ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
జిల్లా వార్తలు
5
ఆదివారం 11 మే 2025

మాల జేఏసీ ఆధ్వర్యంలో పీవీ రావు జయంతి

సుభాష్‌నగర్, మే 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో దళిత సామాజిక ఉద్యమకారుడు పీవీ రావు జయంతిని శనివారం నిర్వహించారు. కరీంనగర్ కోర్టు చౌరస్తాలోగల అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీవీ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ బొగ్గుల మల్లేశం, మేడి అంజయ్య, పాటకుల భూమయ్య, జుంజుపల్లి వివేక్, దండి రవీందర్, మద్దెల రాజేందర్, సౌడమల్ల సన్ని, బొగ్గుల రిషి పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా సాంకేతిక శిక్షణ కేంద్రంలో మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలికలు, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన బాలికలు, ఇతర కారణాలతో నిరాశ్రయులైన వారు, చిల్డ్రన్ హోమ్, మహిళా సంస్థల్లో పెరిగిన బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలతోపాటు దివ్యాంగ బాలికలు దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తారు. వివిధ కోర్సుల్లో ఉన్న 240 సీట్లలో వీరందరికి 70 శాతం సీట్లు రిజర్వ్ చేస్తారని తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 16లోగా జడ్పీ కార్యాలయంలో రెండో అంతస్తులో ఉన్న బాలల పరిరక్షణ విభాగం కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వివరాలకు 9490881098 నంబర్‌లో లేదా కార్యాలయంలోగాని సంప్రదించాలని సూచించారు.

పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

కరీంనగర్ టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఈ నెల 13న నిర్వహించనున్న పాలిసెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డి శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఇందుకు జిల్లా కేంద్రంలో ఎనిమిది పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 4,234 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఉదయం 9:30కే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, 10 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. 11 గంటల తర్వాత నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించరని స్పష్టం చేశారు. విద్యార్థులు హాల్‌టికెట్లను ఇౌజూఝ్ప్.ట్ఘ్పజ్బూఝ్పు.జౌఠి.జీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించాలన్నారు.

నేటి నుంచి జిల్లాస్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, మే 10 (ఆంధ్రజ్యోతి): నగునూర్‌లో 11న జిల్లాస్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ సర్వర్ ఓ ప్రకనటలో తెలిపారు. జిల్లాలోని ఆసక్తి ఉన్న 15 సంవత్సరాల్లోపు క్రీడాకారులు ధ్రువపత్రాలతో నగునూర్‌లోని నెట్‌బాల్ క్రీడా మైదానంలో నిర్వాహకులు అంజనాసాయిని 11న సాయంత్రం 4 గంటలకు కలవాలని సూచించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 15 నుంచి జనగాంలో జరిగే రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. వివరాలకు 6281774073 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్,మే 10(ఆంధ్రజ్యోతి): కరీంనగర్, రూరల్ ప్రాంతాల్లో మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగింపులో భాగంగా ఆదివారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్, రూరల్ ఏడీఈలు పంజాల శ్రీనివాస్ గౌడ్, గాదం రఘు ఓ ప్రకటనలో తెలిపారు. గౌరీశంకర్ కాంప్లెక్స్ బొమ్మ వెంకన్న భవనం, మీరా హాస్పిటల్ ఏరియా, అహ్మద్‌పు రాలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఉదయం 8:30 నుంచి 11:30 గంటల వరకు రేకుర్తి, జగిత్యాల రోడ్డు, సీతారాంపూర్, ఎలగందల్ గ్రానైట్ పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిండు ప్రాణానికి రక్షణ హెల్మెట్



- ప్రమాదాల్లో 50 శాతం ద్విచక్రవాహనదారులవే...
- తలకుతీవ్ర గాయాలతోనే 90 శాతం మరణాలు
- అవగాహనతోనే.. ప్రమాదాల నివారణ

కరీంనగర్ క్రైం, మే 10 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవటం... రోడ్లపై అతివేగంగా ర్యాష్ డ్రైవింగ్ చేయడం... మద్యం మత్తులో.. సెల్ ఫోన్ డ్రైవింగ్.. ట్రిపుల్ రైడింగ్, మైనర్ల రైడింగ్, అతివేగంగా వాహనాలు నడపటం, విన్యాసాలు చేయడం... కారణాలేమైనప్పటికీ బలయ్యేది అమాయకప్రాణాలే.. ఇంటి నుంచి వెళ్లిన కుటుంబ సభ్యులు తిరిగి ఇంటికి క్షేమంగా వస్తారా? అని ఎదురుచూసే పరిస్థితులు నేడు నెలకొన్నాయి. క్షేమంగా వెళ్లి లాభంగా రండి అనేది ఒకప్పటి మాట... లాభం మాట దేవుడెరుగు... క్షేమంగా ఇంటికి చేరితే అదే పదివేలు అని కుటుంబ సభ్యులు ప్రార్థిస్తున్నారు. రోజూ ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి... నిండుప్రాణాలు గాల్లో కలుస్తూనే ఉన్నాయి... రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్రవాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారు. ఇందులో తలకు గాయాల కారణంగా మరణించేవారి సంఖ్య ఎక్కువగా ఉంటున్నది. హెల్మెట్ వాడకపోవటం వల్లనే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. హెల్మెట్‌వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పోలీసు, రవాణాశాఖపై ఉన్నది.

రెండేళ్లలో రోడ్డు ప్రమాదాల్లో 387 మంది మృతి



పోలీసు కమిషనరేట్ పరిధిలో గడిచిన రెండేళ్ళలో 387 మంది మృత్యువాతపడ్డారు. మరో 1,200 మంది వరకు గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. ఇందులో 50 శాతం ద్విచక్రవాహనదారుల ప్రమాదాలే ఉన్నాయి. అతివేగంగా వాహనాలు నడపడంతో అదుపుతప్పి కిందపడటం, ఎదురుగా వాహనాలను ఢీకొట్టడం వంటి ప్రమాదాలతో ఆందోళన కలిగిస్తున్నది. రోడ్డు ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాలతోనే 90 శాతం మంది మరణిసున్నారు. తలకు హెల్మెట్ ధరించిన సమయంలో ప్రమాదం జరిగితే చేతులు, కాళ్లు, ఇతర భాగాల్లో గాయాలతో ప్రాణాపాయం నుంచి తప్పించుకునే అవకాశమున్నది. సున్నితమైన తలకు గాయాలైతే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. జిల్లావ్యాప్తంగా 2023లో జరిగిన రోడ్డు ప్రమాదాలు జరగగా 203 మంది మృత్యువాత పడ్డారు. మరో 600కు పైగా గాయపడ్డారు. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 184 మంది మృత్యువాత పడ్డారు. మరో 600 వరకు గాయపడ్డారు.

● ఉపయోగాలు

ద్విచక్రవాహనదారులు హెల్మెట్ వాడకంతో ప్రమాదాల సమయంలో తలకు రక్షణ కవచంగా నిలుస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగి బైక్ నుంచి కిందపడిన సందర్భంలో తలకు గాయాలుకాకుండా హెల్మెట్ కాపాడుతుంది. ద్విచక్రవాహనంపై ప్రయాణం చేస్తున్న సమయంలో వాహనదారుడు హెల్మెట్ ధరించడం వల్ల దుమ్ము, ధూళి, ఎండ నుంచి హెల్మెట్ రక్షణగా ఉంటుంది. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వాహనదారులను హెల్మెట్ క్షేమంగా ఇంటికి చేర్చుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. కుటుంబ సభ్యులు కూడా బైక్‌పై వెళుతున్న వారికి హెల్మెట్ ధరించాలని తప్పకుండా సూచించాలి. హెల్మెట్ ధరి

(మిగతా 8వ పేజీలో)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుదాం

కరీంనగర్ టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచుదాం.. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షిద్దామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. పీఆర్టీయూ టీఎస్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన 116 మంది ప్రభు త్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయు లను, 50 మంది మండల టాపర్ విద్యా ర్థులను ప్రతిభా పురస్కారాలతో శని వారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను సంఘం చూసుకుం టుందని, ఉపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని సూచిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యతోపాటు మంచి విద్యాబు ద్ధులను, మంచి నడవడిని విద్యార్థులకు నేర్పుతారని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్య ను మాత్రమే అందిస్తారని తెలి పారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షు డు గుండు లక్ష్మణ్, పెద్దపల్లి, మంచి ర్యాల జిల్లాల అధ్యక్షులు సురేష్, శంకర్ పాల్గొన్నారు.

మానసాదేవి ఆలయంలో ముగిసిన వార్షికోత్సవం



త్రిశూలం,సుదర్శన చక్ర స్నానం నిర్వహిస్తున్న వేద పండితులు

గన్నేరువరం, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాసింపేట మానసాదేవి ఆలయంలో మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించిన ఆలయ వార్షికోత్సవం శనివారంతో ముగిసింది. శనివారం ఆలయంలో లక్ష్మీనృసింహ వార్షిక శాంతి కళ్యాణం, ఆంజనేయస్వామికి సహస్ర కదళీ ఫల అర్చన, త్రిశూల, సుదర్శన చక్రాలకు చక్రస్నానం, పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలతో రథోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

గాలివాన బీభత్సం

- పలు చోట్ల విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

సైదాపూర్, మే 10 (ఆంధ్ర జ్యోతి): సైదాపూర్ మండలంలో శనివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టిం చింది. ఆకునూర్ గ్రామంతో పాటు వివిధ గ్రామా ల్లో గాలివానకు ఇళ్లపై ఉన్న రేకులు లేచిపోయాయి. చాలా గ్రామాల్లో చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్ప డింది. విద్యుత్ స్తంభాలు విరిగిపోయి వైర్లు తెగిపో యాయి, గ్రామాల్లో విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. కల్లాల్లోని వరిధాన్యం తడిసిపోయింది. మామిడి తోటలలో మామిడికాయలు నేలరాలాయి.



మానకొండూర్‌లో తడిసిన ధాన్యాన్ని కుప్పగా పోస్తున్న మహిళా రైతు

● తడిసిన ధాన్యం

మానకొండూర్: మానకొండూర్‌లో శనివారం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయింది. స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం వర్షానికి తడిసిపోయింది. వరద ప్రవాహంలో ధాన్యం కొట్టుకుపోతుండా రైతులు వర్షంలో తడుస్తూ కుప్పలు చేశారు. వారం రోజులుగా ఆరబెట్టిన ధాన్యం తడిసిముద్ద అయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

● తెగిన విద్యుత్ వైర్లు

మానకొండూర్‌లో శనివారం కురిసిన వర్షం, గాలి దుమారానికి విద్యుత్‌వైర్లు తెగిపోయాయి. మండల కేంద్రంలోని పల్లెమీద బస్టాండ్ కూడలి నుంచి తూర్పు దర్వాజ బస్టాండ్ కూడలి వరకు ప్రధాన రోడ్డుపై విద్యుత్‌వైర్లు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సులను స్థానిక పోలీసుస్టేషన్ వద్ద నుంచి దారి మళ్లించారు. విద్యుత్ వైర్లు తెగిపోవడాన్ని స్థానికులు గుర్తించడంతో పెనుప్రమాదం తప్పింది. గమనించిన స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేసి తెగిపోయిన తీగలను తొలగించారు.సంజీవ్‌నగర్‌లో వెంకట్‌స్వామి అనే వ్యక్తి ఇంటి పైకప్పు రేకులు గాలి దుమారానికి ఎగిరిపోయాయి.

విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యం

- సీపీ గౌస్ ఆలం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ గౌస్‌ఆలం

కరీంనగర్ క్రైం, మే 10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ టౌన్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీపీ గౌస్ ఆలం పోలీసు అకారులకు ఆదేశించారు. శనివారం నగరంలోని రెండో ఠాణాలో టౌన్, డివిజన్ పోలీసు అధికారులతో సీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ప్రార్థనా మందిరాలు, షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్ ప్రాంతాల వంటి రద్దీ ప్రదేశాల్లో విసిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు పెంచాలని ఆదేశించారు. ప్రధాన కూడళ్ల వద్ద స్టాటిక్ పికెట్స్‌తోపాటు పలుచోట్ల వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులను విచారించి వారి వేలిముద్రలు సేకరించాలని అన్నారు. ఈ తనిఖీల్లో పోలీసులతోపాటు డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ బృందాలు కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల్లో పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్‌లను వినియోగించాలన్నారు. ముఖ్యంగా ప్రజలు ఎక్కువగా సంచరించే బస్టాండ్లు, ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును క్రమంగా పర్యవేక్షించాలని సూచించారు. నిరంతర పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహించాలని, సోషల్ ఎలిమెంట్స్, మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బస్టాండ్లు, ప్రధాన కూడళ్ల వద్ద పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా అనుమానిత వ్యక్తులు లేదా వస్తువుల గురించి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు, సూచనలు ఇవ్వాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేయాలని ప్రజలకు సూచించాలని కోరారు. ముఖ్యమైన, సున్నితమైన ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచాలని, సోషల్ మీడియాపై నిరంతర నిఘా ఉంచడం అవసరమని సీపీ స్పష్టం చేశారు. సమావేశంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, సీఐలు బిల్ల కోటేశ్వర్, కె సృజన్‌రెడ్డి, జాన్‌రెడ్డి, శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

కిక్కిరిసిన కరీంనగర్ బస్టాండ్



కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

భగత్‌నగర్, మే 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాల (టీజీఆర్‌జేసీ) ప్రవేశ పరీక్ష ఆదివారం నిర్వహించడంతో కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ శనివారం కిక్కిరిసి పోయింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాలుగు తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాలలు ఉండగా, 8,400 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. పరీక్ష రాసేందుకు ఉమ్మడి జిల్లాలోని పలువురు విద్యార్థులు బస్సులను ఆశ్రయించడంతో ఒక్కసారిగా కరీంనగర్ బస్‌స్టేషన్ విద్యార్థులతో నిండిపోయింది. కరీంనగర్‌లో పరీక్ష ముగిసిన తర్వాత విద్యార్థులు తిరుగు ప్రయాణంలో వేలాదిగా బస్టాండ్‌కు చేరుకోవడంతో బస్టాండ్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. వచ్చిన బస్సుల్లో సీట్ల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు బస్సుల వెంట పరిగెత్తారు. ఒకే సమయంలో బస్టాండ్‌కు విద్యార్థులుచేరుకోవడంతో అన్నిరూట్లలో కొంత మేర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గురుకుల ప్రవేశ పరీక్ష నేపథ్యంలో విద్యార్థుల రద్దీకి అనుగుణంగా అన్నిరూట్లలో 25 ప్రత్యేక బస్సులను నడిపించామని టీజీ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ బి రాజు తెలిపారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.

కష్టాల కొలిమిలో కొండంత అండ.. మా అమ్మ!

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

7

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ చేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ అయిన మావుసూరి గణేష్, తండ్రి: రాజయ్య, వయస్సు 37సం.లు, వృత్తి: వ్యాపారం, ఇ.నెం. 12-430, గాంధీ నగర్ రోడ్, హుజురాబాద్ గారు తేది : 20-04-2025 రోజున సైదాపూర్ మండలం, ఎలబోతారం నుండి సైదాపూర్ వెళ్తుండగా తన వద్ద గల రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 4891/2014, తేది: 18-12-2014 (కాచం సాయిరాం గారు నార్ల సదానందం నుండి ఇ.నెం. 12-431 గల ఇల్లును కొనుగోలు చేసిన రిజిస్టర్ సేల్ డీడ్) పోగొట్టుకున్నారు. ఇట్టి విషయమై నా క్లయింట్ సైదాపూర్ పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు చేసియున్నారు.

కావున దయచేసి పైన పేర్కొన్న దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల వెంటనే అట్టి దస్తావేజును సంబంధిత పోలీస్ స్టేషన్‌లో గాని, నా యొక్క క్లయింట్‌కు గాని అందజేయగలరని కోరనైనది.

తేది: 10-05-2025

సం/- ముక్కెర రాజమౌళి (రాజు)
న్యాయవాది, హుజురాబాద్,
సెల్ : 94405 45576

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. **నిర్వాహక కార్యాలయం:** 6వ అంతస్తు(లెవల్2)భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,మన్పోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో దేనినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 20-05-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 4-92,గాంధీచౌక్,మంథని-505184.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MNTHNPJ2408060002	KONDILLA BHUMAIAH		

వేలం తేది: 20-05-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం.3-2-3,భారతీయ కాంప్లెక్స్,జెండా చౌరస్తా దగ్గర,పెద్దపల్లి-505172.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
LXMNRPJ2408140011	PALA RAMESH	LXMNRPJ2411190009	CHILUMULA SADANANDAM

వేలం తేది: 20-05-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం. 1-2-140,మొదటి అంతస్తు,ఎల్.ఐ.సి ఆఫీస్ ప్రక్కన,సుభాష్‌రోడ్,సిర్పూర్‌కాగజ్‌నగర్-504296.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
SIKZNPJ2411090006	PRASHANJEET GAIN	SIKZNPJ2411220004	PRASHANJEET GAIN

వేలం తేది: 20-05-2025 వేలం చిరునామా: శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీసు, HNO.773 ,74, ,గంగా రెడ్డి రోడ్, 2వ అంతస్తు,వెంకటేశ్వర టాకీస్ ఎదురుగా మంచిర్యాల.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
BLMPYPJ2408080010	BHUKYA SAI KRUSHNA	BLMPYPJ2411210007	RAMESH SALIGAMA
JNARMPJ2411160001	RAYA SHASHIKUMAR		

వేలం తేది: 21-05-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం.2-2-252,1వ అంతసు,తహసీల్ చౌరస్తా,జగిత్యాల-505327.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
JAGTIPJ2411020001	NERELLA LATHA	JAGTIPJ2411190004	PENDALA RAJAIAH
JAGTIPJ2411120007	BILLARAPU RADHA	JAGTIPJ2411260003	VANITHA GOLLAPELLY
JAGTIPJ2408160004	PUDARI LACHAVVA		

వేలం తేది: 21-05-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.2-6-253, 1వ అంతసు,కొత్తబస్టాండ్ రోడ్,కోరుట్ల,కరీంనగర్ జిల్లా-505326.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
KORTLPJ2411110001	M D RAFI	KORTLPJ2408280003	MUNUGANTI MAHESH
KORTLPJ2411210004	REVELLY YELLAIAH	TKORUPJ2411110001	CHETLAPALLY RAMESH

వేలం తేది: 21-05-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.1-8-252, 2వ అంతసు,ప్రధాన రహదారి,మెట్‌పల్లి,కరీంనగర్ జిల్లా-505325.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MTPL1PJ2411040007	BATHULA RAMANAIAH	MTPL1PJ2411140011	NUKALA NAVEEN
MTPL1PJ2411080001	SAMUDRALA RAHUL	MTPL1PJ2411150001	BHGYA MARKA

వేలం తేది: 21-05-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-4-1,ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం సమీపంలో,గణేష్ నగర్, కరీంనగర్.505001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
KNMG3PJ2411200007	MADIPOJU SAIKRISHNA	KMNG2PJ2411250005	RAMBABU GUGULOTHU
KMNGRPJ2411200003	VADDE MADHU		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ ఎం.అశోక్ కుమార్** ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 11.05.2025
స్థలం: కరీంనగర్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్





- జగిత్యాల మామిడి మార్కెట్‌లో మూడు వేలకుపైగా వలస కూలీలు
- ప్రతీ యేటా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బిహార్, ఒడిశా, మహారాష్ట్ర నుంచి కూలీల రాక
- తోటల్లో మామిడిని కోయడం నుంచి రవాణా వరకు పనులు
- భద్రత, వసతులపై పట్టించుకోని వ్యాపారులు
- దృష్టిసారించని కార్మికశాఖ అధికారులు



జగిత్యాలలో పశువుల షెడ్లలో వసతి ఏర్పరుచుకున్న కూలీలు

వలస కూలీ.. వసతుల లేమి

జగిత్యాల, మే 10 (ఆంధ్రజ్యోతి): ఉన్న ఊర్లో పనులు దొరకక పొట్ట చేత పట్టుకొని ఇంటిల్లిపాది వలస వచ్చి జగిత్యాల జిల్లాలోని మామిడి మార్కెట్‌లో పనులు నిర్వహి స్తున్న కూలీల బతుకులకు భరోసా దక్కడం లేదు. ప్రతీ యేటా ఏప్రిల్, మే, జూన్ నెలల్లో జిల్లాలోని జగిత్యాల, కోరు ట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి ప్రాంతాల్లో జరిగే మామిడి మార్కెట్‌లో కూలీ పనులు నిర్వహించడానికి తమ రాష్ట్రాల నుంచి వీరు ఇక్కడికి చేరుకుంటుంటారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు 40 వేల ఎకరాల్లో మామిడి తోటలు న్నాయి. స్థానికంగా కూలీల కొరత ఏర్పతుండడం వల్ల ప్రతీ యేటా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బిహార్, ఒడిశా, మహారాష్ట్ర నుంచి కూలీలు ఇక్కడికి వ్యాపారులు రప్పిస్తున్నారు. ముం దుగా ఏర్పాటు చేసుకున్న ఒప్పందం ప్రకారం వ్యాపారులను కూలీలను రప్పించి పనులు అప్పగిస్తారు.

● అసౌకర్యాల నడుమ జీవనం...

వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కూలీలు అంతా మామిడి మార్కెట్ సీజన్ ముగిసే వరకు వ్యాపారుల షెడ్ల సమీపాల్లోనే తాత్కాలిక గుడారాలు ఏర్పాటు చేసుకోవడం, చెట్ల నీడన, రేకుల షెడ్లలో, పశువుల షెడ్లలో వసతి పొందుతుంటారు. సుమారు మూడు నెలల పాటు స్థానికంగా ఉండే వలస కూలీలు తాత్కలికంగా ఏర్పరుచుకున్న నివాస ప్రాంతాల్లో ఉదయం, రాత్రి వేళల్లో ఆరుబ యట వంటలు చేసుకోవడం, రాత్రి వేళల్లో ఇక్కడే ఉక్కపోత, దోమలు, పశువులు, పురుగుల ఇబ్బందుల మధ్య నిద్రిస్తుంటారు. కనీస వసతు లైన మంచినీరు, విద్యుత్ వంటివి లేకున్నా అసౌకర్యాల మధ్య జీవనం సాగిస్తున్నారు. మహిళా కూలీలు టెంట్లు వేసుకొని స్నానాలు చేయ డం, దుస్తులు మార్చుకోవడం ఇబ్బందికరంగా తయారైంది. కూలీల వెంట వచ్చే బాల బాలికలు ఇక్కడే ఆడుకోవడం, పుట్టలు, గుట్టల వద్ద ప్రమాదకర ప్రాంతాల్లో సంచరించడం వంటివి చోటుచేసుకుం టున్నాయి. వలస కూలీల పిల్లలకు చదువు చెప్పించడానికి తాత్కాలిక వసతులు ఏర్పాటు కావడం లేదు.



షెడ్ల కింద నివాసం ఉన్న కూలీలు, పిల్లలు

● రోజు కూలి 500-700 రూపాయలు..

మామిడి చెట్ల నుంచి కాయలు కోయడం, వాహనాల్లో లోడింగ్, మార్కెట్‌కు రవాణా, వ్యాపారుల షెడ్లలో కుప్పలు పోయడం, డబ్బాల్లో ప్యాకింగ్, హమాలీ, ఢిల్లీ, గుజరాత్ తదితర ప్రాంతాలకు పంపడానికి లారీల్లో లోడింగ్ చేసే వరకు అడుగడుగునా సంబంధిత కూలీలు పలు పనులు నిర్వహిస్తారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో ఆయా ప్రాంతాల నుంచి రైళ్లలో జిల్లాకు చేరుకుంటారు. ఇక్కడ మామిడి కాయల కోతలు ప్రారంభంకాగానే పనుల్లో నిమగ్నమవు తుంటారు. మామిడిని మార్కెట్ చేయడం, లాభాలు పొందడంపైనే దృష్టి సారిస్తున్న వ్యాపారులు కూలీల భద్రత, వసతులను పట్టించుకోవడం లేదు. కార్మిక శాఖ అధికారులు సైతం కూలీల స్థితిగతులపై దృష్టి సారించడం లేదు. ఫలితంగా మామిడి కూలీలు నానా అవస్థలు పడుతున్నారు. వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న షెడ్లలో ప్యాకింగ్, లోడింగ్ పనులు చేసే కూలీలకు రోజుకు రూ. 600, తోటల వద్దకు వెళ్లి మామిడి కాయలు తెంపే కూలీలకు రూ. 500 నుంచి రూ. 700 వరకు వ్యాపారులు కూలీగా చెల్లిస్తున్నారు.

● ప్రమాదకర ప్రయాణాలతో..

జగిత్యాల జిల్లాకు పనుల నిమిత్తం వచ్చిన కూలీలు తోటల వద్దకు వెళ్లి మామిడి కాయలను తెంపడానికి వివిధ జిల్లాలకు వ్యాపారులు సమకూర్చిన గూడ్స్ వాహనాల్లో వెళ్తుంటారు. ప్రధానంగా కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్, నిర్మల్, కుమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల తదితర జిల్లాల్లోని మామిడి తోటలకు వెళ్లాల్సి ఉంటుంది. తోటల వద్దకు కూలీలను తరలించి మామిడి కాయలు తెంపి వాహనాల్లో తరలించే సమయంలో భద్రతలేని ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. గూడ్స్ వ్యాన్లు, ఆటోలు, లారీలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఉదయం తోటకు వెళ్లే సమయంలో, సాయంత్రం వేళ తోటల నుంచి వ్యాపార కేంద్రానికి వచ్చే సమయంలో పరిమితికి మించి కూలీలను ఎక్కిస్తుండడం, మామిడి కాయలు లోడ్‌పైనే కూలీలు కూర్చొని ప్రయాణం చేస్తుండడం వల్ల పలు సందర్భాల్లో ప్రమాదాలకు గురవ ుతున్నారు. గత యేడాది మే 20వ తేదిన జిల్లాలోని కొడిమ్యాల మండలం పూడురు శివారులో దొంగలమర్రి వద్ద టైర్ పేలి మామిడి కాయల లోడ్ వ్యాన్ అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో మధ్యప్రదేశ్‌కు చెందిన ముగ్గురు వలస కూలీలు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకోవడం ఇందుకు నిదర్శనం. ప్రతీ యేటా కనీసం మూడు, నాలుగు ప్రమాద సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తోటల నుంచి మామిడికాయల తరలింపునకు ఎక్కువగా ఫిట్‌నెస్ లేని వాహనాలను వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.



ప్రమాదకరంగా వాహనంలో ప్రయాణిస్తున్న కూలీలు

పొట్ట కూటికోసం రాక తప్పడం లేదు



- ప్రేమ్‌లాల్ చౌహాన్, రాతిపుట్ గ్రామం, కార్పన్ జిల్లా, మధ్యప్రదేశ్

పొట్ట కూటికోసం ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడి మామిడి మార్కెట్‌లో పనుల కోసం వస్తున్నాము. ప్రతీ యేటా పిల్లా పాపలతో వస్తూ పనులు నిర్వహిస్తున్నాము. వసతులు లేకపోవడంతోపాటు చాలీచాలని కూలి వస్తోంది.

చెట్లనీడనే వసతి..



- రాజు, పాజానామా గ్రామం, గోరఖ్‌పూర్ జిల్లా, ఉత్తరప్రదేశ్

దూర ప్రాంతాల నుంచి మామిడి మార్కెట్‌లో పనిచేయడానికి కుటుంబ సమేతంగా వచ్చాము. చెట్ల నీడనే వసతిగా మార్చుకుంటున్నాము. మహిళలు, చిన్నారులకు వసతి కష్టతరంగా మారుతోంది. ఆరుబయటే స్నానాలు, దుస్తులు మార్చుకోవడం, నిద్రించడం, భోజనాలు చేస్తున్నాము.

బతుకుతెరువు కోసం వలస వస్తున్నాము



- ముఖేశ్, పెప్రీ గ్రామం, కండువా జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం

మా రాష్ట్రంలో ఉపాధి లేకపోవడంతో బతుకు తెరువు కొరకు వలస వస్తున్నాము. వందల కిలో మీటర్ల దూరం నుంచి వచ్చి ఇక్కడి మామిడి మార్కెట్‌లో పనులు చేస్తున్నాము. ప్రతీ సంవత్సరం రెండు నెలలకు పైగా పిల్లా పాపలతో వచ్చి నివాసం ఉంటున్నాము. వసతులు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము.

ఆలయంలో చోరీకి పాల్పడిన దొంగల అరెస్ట్

సుల్తానాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవునిపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో చోరీకి పాల్పడిన ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దేవునిపల్లి లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇద్దరు దొంగలు చోరీకి పాల్పడ్డారు. పెద్దపల్లి శాంతినగర్‌లో ఉంటున్న జూలపల్లి మండలం తెలు కుంటకు చెందిన కుర్ర రవి, అతడి మిత్రు డు పెద్దపల్లి శాంతినగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ ఎండి అన్వర్‌లు సులభంగా డబ్బు లు సంపాదించాలని చోరీకి పాల్పడ్డారని తెలిపారు. రవికి గతంలో చోరీలకు పాల్ప డ్డాడు. దొంగతనానికి పాల్పడితే జల్సాగా బతకవచ్చనే ఆలోచనతో శుక్రవారం ఉద యం నుంచి సాయంత్రం వరకు ఆలయం వద్ద రెక్కీ నిర్వహించారు. రాత్రి చోరీకి పాల్పడి ఆలయంలో గంగాళంతోపాటు యాగశాల వద్ద ఉన్న నాగ పడిగే 15 కిలోలు బరువున్న రెండు ఇత్తడివి చోరీ చేశారు. శనివారం ఉదయం ఆలయ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. శనివారం నారాయణపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పట్టు బడ్డారని, కేసునమోదుచేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. 24 గంటలు గడవక ముందే పోలీసులు చాకచక్యంగా నిందితులను పట్టుకున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

చందుర్తి, మే 10 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్ కేసులో వేములవాడ కోర్టు ఒకరికి జైలుశిక్ష విధించినట్లు చందుర్తి ఎస్ఐ అంజయ్య శుక్రవారం తెలిపారు. మండ లంలోని ఆశిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన బొజ్జ తిరుపతికి రెండు రోజుల జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. ఎస్సై మాట్లా డుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి పట్టుపడితే జైలుకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

చొప్పదండి, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్నకొండ శివారులో రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. వివరాల్లోకి వెళితే.. ఆర్నకొండకు చెందిన చీకట్ల శంకరయ్య కమ్మరిఖాన్‌పేట ఎక్స్‌రోడ్ వద్ద ఉన్న హోటల్‌లో టీతాగి రోడ్డు దాటుతున్నాడు. ఈక్రమంలో ధర్మారం నుంచి కరీంనగర్‌వైపు వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శంకరయ్య తలకు తీవ్రగాయాలుకాగా 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శంకరయ్య మృతిచెందాడు. శంకరయ్య కూతురు ప్రేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేందర్ తెలిపారు.

గుండెపోటుతో ఉపాధిహామీ కూలీ మృతి



రాములు(ఫైల్)

రాయికల్, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలం లోని వీరాపూర్ గ్రామానికిచెందిన ఎగోలపు రాములు(50) అనే ఉపాధిహామీ కూలీ గుండె పోటుతో మృతిచెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. రాములు ఈనెల 8న ఉద యం గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనికి వెళ్లాడు. అక్కడ పనిచేస్తుండగా సుమారు తొమ్మిది గంటల సమయంలో గుండెలో నొప్పి రావడంతో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ సూచనల మేరకు కుటుంబసభ్యులు రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్సపొందుతూ శనివారం ఉదయం మరణించినట్లు గ్రామస్థులు తెలిపారు.

ధాన్యం లారీ బోల్తా



బోల్తాపడ్డ లారీ

ఓదెల, మే 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం నుంచి భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం వైపు వెళ్లే రోడ్డు మార్గమధ్యలో శనివారం ధాన్యం లారీ బోల్తా పడింది. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో బస్తాలను లోడ్ చేసి సుల్తాన్‌బాద్‌లోని రైసుమిల్లుకు రవాణా చేస్తుండగా ఎదురుగా వస్తున్న మహిళను తప్పించే క్రమంలో లారీ బోల్తా పడింది. బస్తాలు పగిలిపోవడంతో ధాన్యం నేలపాలైంది. ఈ ప్రమాదం నుంచి డ్రైవర్ సురక్షితంగా బయట పడ్డాడు. మళ్లీ మరో లారీని తెప్పించి బస్తాలను లోడ్ చేయించి పంపించారు.

డ్రైవర్‌కు జైలు శిక్ష

సుల్తానాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతికి కారణమైన లారీ డ్రైవర్‌కు 10 నెలల జైలు శిక్షను సుల్తానాబాద్ సివిల్ కోర్టు జూనియర్ జడ్జి దుర్గం గణేష్ విధించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. 2016లో మండలంలోని నారాయణపూర్ ఎక్స్‌రోడ్ సుగ్లాంపల్లి వద్ద లారీ డ్రైవర్ ఠాగూర్ అర్జున్ సింగ్ వేగంగా నడుపుతూ ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ పొన్నాల రవికి తీవ్ర గాయాలు కాగా ట్రాక్టర్‌లో ఉన్న మరో ఇద్దరు కలవేని అశోక్, ఎలబోతారం కుమార్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. అప్పటి ఎస్సై రాజేష్ కేసు నమోదు చేశారు. శనివారం సాక్ష్యులను కోర్టు కానిస్టేబుల్ దేవరాజు, పీపీ శ్యాంప్రసాద్ ప్రవేశపెట్టగా సివిల్ జడ్జి లారీ డ్రైవర్ కు 10 నెలల జైలు శిక్ష విధించగా డ్రైవర్‌ను జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్యాయత్నం

● ఆస్పత్రికి తరలింపు

శంకరపట్నం, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన మర్రి సమయ్య శనివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు. చికిత్స నిమిత్తం సమ్మయ్యను హుజూరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు వారు తెలిపారు. ఆత్మహత్యయత్నానికి గల కారణాలు తెలియరాలేదు.

దుబాయ్‌లో రోడ్డు ప్రమాదం

● అల్లీపూర్‌వాసి మృతి

రాయికల్, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలం లోని అల్లీపూర్‌కు చెందిన రమేష్(42) శుక్రవారం దుబాయ్‌లో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. రమేష్ కొన్ని సంవత్సరాలుగా దుబాయ్‌లోని ఓ బేకరీలో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో రమేష్ ప్రయాణిస్తున్న ట్రక్కు మరో ట్రక్కును ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రభుత్వం మృతదేహాన్ని సకాలం లో గ్రామానికి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. రమేష్ కూతురు వివాహం కాగా భార్య సునంద, కుమారుడు విఘ్నేష్ ఉన్నారు.





దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదం, రమేష్ (ఫైల్)

రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన యువకుడిపై కేసు నమోదు

ఇల్లంతకుంట, మే 10 (ఆంధ్రజ్యోతి) : మండలం లోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బొర్ర స్వామి అనే యువకుడు సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ప్రజలను రెచ్చగొట్టే విధంగా, శాంతిభద్రత ల సమస్య సృష్టించే విధంగా వాట్సాప్‌లో పోస్టులు పెడుతున్నాడని ఇల్లంతకుంటకు చెందిన నాగసము ద్రాల బాలకృష్ణ ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి స్వామి వద్ద నుంచి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసు కొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఎవరు వ్యవహరించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని ఎస్సై తెలిపారు.

వివాహిత అదృశ్యం

ఇల్లంతకుంట, మే 10 (ఆంధ్రజ్యోతి) : మండలం లోని నర్సక్కపేట గ్రామానికి చెందిన బెంద్రం లచ్చవ్వ(46) అనే వివాహిత అదృశ్యం అయినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. లచ్చవ్వ శనివారం ఉదయం నుంచి కని పించడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఎవరికైనా కనిపించినట్లయితే పోలీసులకు సమాచారం అందివ్వాలని ఎస్సై కోరారు.

నకిలీ గల్ఫ్ ఏజెంట్లను ఉపేక్షించం

● 23మంది వద్ద రూ.80లక్షలు తీసుకుని మోసం చేసిన ఏజెంట్ అరెస్ట్

● రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బీ గితే

సిరిసిల్ల క్రైం, మే 10 (ఆంధ్రజ్యోతి): నకిలీ గల్ఫ్ ఏజెంట్లు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఎస్పీ మహేష్ బీ గితే అన్నారు. నిజామాబాద్ జిల్లా భీంగల్‌కు చెందిన సయ్యద్‌అశ్వక్ అనేగల్ఫ్ ఏజెం టును శనివారం అరెస్టుచేసి రిమాండుకు తర లించినట్లు ఆయన తెలిపారు. రాజన్నసిరిసిల్ల జిల్లాకు చెందిన 23మందికి అజర్‌బైజాన్ దేశంలో కంపెనీ వీసా ఇప్పిస్తానని, మంచిజీతం ఉంటుందని నమ్మ బలికి వారి నుంచి రూ.80లక్షలు తీసుకుని వీరందరిని విజిట్ వీసాపై పంపించి మోసం చేశాడని తెలిపారు. తంగళ్లపల్లి మండలం మండపల్లి గ్రామానికి చెందిన పంజావేణు అనేవ్యక్తి ఏజెంట్ సయ్యద్‌అశ్వక్‌పై స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా, విచారణ అనంతరం నకిలీ ఏజెంటుగా నిర్ధారించి సయ్యద్ అశ్వక్‌ను రిమాండుకు తరలించా మన్నారు.

జిల్లా నుంచి ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ఇమిగ్రేషన్ చట్టబద్ధత ఉన్నవారినుంచి వీసా పొందా లన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న ఏజెంట్లు తమ వైఖరి మార్చుకోకపోతే కఠినచర్యలు తప్పవన్నారు. జిల్లా పరిధిలో ఎవరైనా నకిలీ ఏజెంట్ల చేతిలో మోసపోతే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు అందిన తక్షణమే కేసులు నమోదుచేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధినిమిత్తం గల్ఫ్‌కు వెళ్లేవారి నుంచి అధిక మొత్తంలో డబ్బులు తీసుకుని, నకిలీ విసాలు ఇచ్చి పాస్‌పోర్టులను దగ్గర ఉంచుకొని మోసాలకు పాల్పడుతున్న 22మంది నకిలీ ఏజెంట్లపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఉపాధినిమిత్తం గల్ఫ్‌కు వెళ్లాలనుకునే వారు లైసెన్సు కలిగిఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించాలన్నారు.

లైసెన్సు కలిగిఉన్న ఏజెంట్ల నుంచే వీసాలను పొందాలన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లేవారు ఏజెంట్ల లైసెన్సు వివరాలను తెలుసుకునేందుకు, నకిలీ ఏజెంట్లపై ఫిర్యాదు చేయాలనుకునేవారు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఫోన్ నంబరు 87126 56411లో సంప్రదించాలన్నారు. లేదా దగ్గరలోని పోలీస్‌స్టేషన్లో సంప్రదించాలని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.

విద్యుత్ స్తంభంపైనే ప్రాణాలు వదిలాడు..

● విద్యుదాఘాతంతో ప్రైవేట్ హెల్పర్ మృతి

● జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం గొర్రెపల్లిలో ఘటన



విద్యుత్ స్తంభంపై నాగరాజు మృతదేహం



నాగరాజు(ఫైల్)

మల్లాపూర్, మే, 10 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామం లో విద్యుత్‌స్తంభంపై మరమ్మతులు చేస్తున్న క్రమంలో ప్రైవేట్ హెల్పర్ విద్యుదాఘాతానికి గురై శనివారం మృతి చెందాడు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గొర్రెపల్లి గ్రామానికి చెందిన మదాం నాగ రాజు(32) అనే యువ కుడు ప్రైవేట్ విద్యుత్ హెల్పర్‌గా పనిచేస్తు న్నాడు. శనివారం గ్రామ శివారులోని ఓ రైతు పొలంలో ఉన్న స్తంభంపై విద్యుత్‌తీగలు తెగిపోవడంతో విద్యుత్ అధికారులకు సమాచారం అందించి మరమ్మతుల పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో పైన ఉన్న 11కేవీ విద్యుత్‌తీగలు ప్రమా దవశాత్తు నాగరాజుకు తగిలి విద్యుదాఘాతానికి గురై స్తంభంపై మృతిచెందాడు. నాగరాజు మృతదేహాన్ని విద్యుత్ అధికారులు, రైతులు ఎక్స్‌కావేటర్ సహాయంతో కిందికి దింపి కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీ లించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు నాగరాజుకు భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. నాగరాజు మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

కోరుట్లలో పోలీసుల విస్తృత తనిఖీలు



షాపింగ్‌మాల్‌లో డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

కోరుట్ల రూరల్, మే 10 (ఆంధ్ర జ్యోతి): కోరుట్ల పట్టణంలోని జన సంచారం అధి కంగా ఉన్న ప్రదే శాల్లో శనివారం పోలీసులు విస్తృ తంగా తనిఖీలు నిర్వహించారు. కోరుట్ల ఎస్ఐలు శ్రీకాంత్, రామ చంద్రుడు ఆధ్వర్యంలో డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని కొత్తబస్టాండ్, షాపింగ్‌మాల్స్, రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడారు. అనుమానితులు కనపడితే సమాచారం అందించాలని సూచించారు.

హెల్పర్‌కు గాయాలు

సిరిసిల్ల క్రైం, మే 10 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ ప్రభుత్వబాలికల కళాశాల ఎదురుగాగల ట్రాన్స్‌ఫార్మ ర్‌పై శనివారం రాత్రి శోభన్‌హెల్పర్ మరమ్మతు చేస్తున్నాడు. ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కిన హెల్పర్ విద్యుత్‌షాక్ తగిలి కిందపడడంతో గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే అతన్ని చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. దీంతో సిరిసిల్ల పట్టణంలో గీతానగర్‌లో విద్యుత్తుకు అంతరాయం కలిగింది.

ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్

● ఇంటిలో సోదాలు.. 25 తులాల బంగారం, 5 వేల నగదు సీజ్ ● రెండు లాకర్లు, బ్యాంక్ ఖాతాల గుర్తింపు

కరీంనగర్ క్రైం, మే 10 (ఆంధ్రజ్యోతి): లంచం తీసుకుంటూ పట్టుబడిన నీటిపారుదల శాఖ రాజన్న సిరిసిల్ల డివిజన్-7 ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఈఈ) ఎర్రంరెడ్డి అమరేందర్‌రెడ్డికి ఏసీబీ కోర్టు శనివారం 14రోజుల రిమాండ్ విధించింది. చెక్‌డ్యాం నిర్మాణానికి సంబంధిం చిన బిల్లు మంజూరుకు కాంట్రాక్టర్‌ను లక్ష రూపాయలు లంచం డిమాండ్‌చేసి రూ.60 వేలు తీసుకుంటుండగా శుక్రవారం విద్యారణ్య పురిలోని ఈఈ ఇంట్లో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈక్రమంలో అమరేందర్‌రెడ్డి ఇంటిలో శుక్రవారం, శనివారం సోదాలు నిర్వ హించారు. 25తులాల బంగారం, 5వేల నగదు తోపాటు ఇతర ఆస్తులు, ప్రభుత్వ పనులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఫైళ్లసీజ్ చేశారు. అమరేందర్‌రెడ్డి కుటుంబ సభ్యుల పేరిట రెండు బ్యాంక్‌లాకర్లు, మరికొన్ని బ్యాంక్ ఖాతాలు ఉన్నట్లు గుర్తించారు. శనివారం సెలవు దినం కావడంతో సోమవారం ఆ రెండు లాకర్లతోపాటు అమరేందర్‌రెడ్డి లాకర్‌ను, బ్యాంక్‌ఖాతాలను తనిఖీ చేయనున్నట్లు అధికా రులు తెలిపారు. ఇదే కాంట్రాక్టర్ నుంచి కొద్ది నెలల కిందట రూ.కోటి బిల్లు మంజూరుకు రూ.4 లక్షలు లంచం తీసుకున్నట్లు, దీనిపై కూడా కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

● అక్రమ ఆస్తుల కేసు నమోదయ్యే అవకాశం

ఈఈ అమరేందర్‌రెడ్డిపై కరీంనగర్ ఏసీబీ పోలీసులు ట్రాప్‌కేసు నమోదుచేశారు. ఆయన ఇంట్లో లభించిన సొమ్ములు, విలువైన డాక్యు మెంట్లు పరిశీలించిన తరువాత అక్రమ ఆస్తుల కేసు నమోదు అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఈఈకి సబంధించిన అక్రమ ఆస్తుల చిట్టాను ఆయన బాధితులు కొందరు ఏసీబీ పోలీసులకు అందించినట్లు తెలిసింది. దీనిపై ఉన్నతాధికారులతో చర్చిం చిన మీదట కేసు నమోదు చేసే అవకాశం ఉంది.

● ముడుపుల స్వీకరణలో జాగ్రత్తలు

ఈఈ ఎర్రంరెడ్డి అమరేందర్‌రెడ్డి ముడు పులు డిమాండ్ చేసి స్వీకరించే సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటాడని బాధిత కాంట్రాక్టర్లు చెబుతున్నారు. శుక్రవారం కూడా కాంట్రాక్టర్ వద్ద 60 వేల రూపాయలు లంచం తీసుకునేందుకు ఉదయం నుంచి రాత్రి వరకు వేచి ఉండి ఇంటికి రావాలని సూచించాడని, తీరా 60వేల రూపాయలు తీసుకున్న సమ యంలో కరెన్సీ నోట్లకు తన వేలిముద్రలు, నోట్లకు పూసిన రంగు అంటకుండా ఇంటి ఆవరణలో ఉన్న కొడుకు టీ షర్ట్, మరో బట్టలో చుట్టి, ఒక కవర్‌లో పెట్టి ఇంటి పక్కన ముళ్ల పొదల్లో పారేశాడు. ఒకవేళ ఏసీబీ పోలీసులు లేనట్లయితే ఆ తరువాత ముళ్లపొదల్లో నుంచి డబ్బులు తీసుకునేవాడు. కానీ అక్కడే మారు వేశంలో ఉన్న ఏసీబీ పోలీసులు వెంటనే ఈఈని పట్టుకొని విచారించగా మొదట బుకాయించాడు. ఏ అనుమతితో తన ఇంట్లోకి వచ్చారంటూ ఎదురు ప్రశ్నించాడు. అప్పటికే లంచం డిమాండ్ చేసిన సాక్ష్యాలు చూపించ డంతో మిన్నకుండా ఉండి పోయాడు. ఆ డబ్బులు ముళ్లపొదల్లో కవరులో లభించాయి. అమరేందర్‌రెడ్డి కాంట్రాక్టర్లతోపాటు కింది స్థాయి అధికారులు, సిబ్బందిని కూడా వేధింపులకు గురిచేస్తుండేవాడని బాధితులు చర్చించుకుంటున్నారు.

దేశ రక్షణ నిధికి ఎమ్మెల్యే మేడిపల్లి నెల వేతనం విరాళం



కరీంనగర్ అర్బన్, మే 10(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపుతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ సరిహద్దులో పాకిస్తాన్ ముష్కరులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు సెల్యూట్ చెప్పారు. ప్రతి భారతీయుడు ఇండియన్ ఆర్మీకి మద్దతుగా నిలవాలన్నారు. భారత సైన్యానికి పూర్తి సంఘీభావం తెలుపుతూ కర్తవ్యంగా దేశ రక్షణ నిధికి ప్రజా ప్రతినిధులు ఒక నెల వేతనాన్ని అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపుతో విరాళం అందజేసినట్లు తెలిపారు. పహల్గాంలో అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులపై దాడికి 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్‌కు ఇండియన్ ఆర్మీ సరైన గుణపాఠం చెప్పిందన్నారు.

మధ్యమానేరు సమీపంలో పోలీసు బృందాల తనిఖీలు

ఇల్లంతకుంట, మే 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని కందికట్కూర్ వద్ద మధ్య మానేరు సమీపంలో పోలీస్ బృందాలు తనిఖీలు చేపట్టారు. మధ్యమానేరు కట్ట, గేట్లు, అండర్ టన్నెల్‌లో శనివారం డాగ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు పరిశీలించాయి. ఒక్కసారిగా తనిఖీలు చేపట్టడంతో ఏం జరుగుతుందోనని తెలుసుకోవడానికి గ్రామస్థులు ఆసక్తి కనబర్చారు. తనిఖీలలో ఇన్‌చార్జి మనోజ్‌కుమార్, బాలు, ఆంజనేయులు, సుధాకర్, కొండి కొప్పుల శ్రీనివాస్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

HAPPY Mother's Day

అమ్మా.. వందనం



● నేడు ప్రపంచ మాతృ దినోత్సవం

● మాతృదినోత్సవ నేపథ్యం

మదర్ ఆఫ్ గాడ్స్‌గా భావించే రియాకు నివాళి సమర్పించే క్రమంలో రోమన్‌లు మదర్ ఆఫ్ గాడెస్‌గా పరిగణించే సైబెల్‌కి గౌరవ సూచికంగా మాతృదినోత్సవాన్ని నిర్వహించేవారు. 17వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో 40 రోజుల్లోని నాలుగో ఆదివారం తల్లులకు గౌరవ పూర్వకంగా మదరింగ్ సండే పేరిట ఉత్సవాలు నిర్వహించారు. 1872లో అమెరికాలో ఆలియావర్డ్ హోవే అనే మహిళ తొలిసారి ప్రపంచ శాంతి కోసం మాతృదినోత్సవం జరుపాలని ప్రతిపాదించారు. ఇందుకోసం బోస్టన్‌లో సమావేశాలు ఏర్పాటు చేశారు. సివిల్ వార్ గాయాల స్మృతులను చెరిగిపోయేలా చేసేందుకు మదర్స్ ఫ్రెండ్స్ షిప్ డే నిర్వహించిన అన్నా మేరీ జెర్విన్ అనే మహిళ 1905, మే 9న చనిపోయింది. ఆవిడ కూతురైన మిస్ జెర్విస్ మాతృ దినోత్సవం నిర్వహించాలని ప్రచారం చేయడంతో పాటు తన తల్లి ద్వితీయ వర్ధంతి సందర్భంగా మే నెల రెండో ఆదివారం తొలిసారి 1910లో వర్జీనియాలో మాతృదినోత్సవం నిర్వహించింది. జెర్విన్ కృషి ఫలితంగా 1911 నాటికి అమెరికా అన్ని రాష్ట్రాల్లో ఈ దినోత్సం నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. 1914లో నాటి అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్ మాతృ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడంతోపాటు ఆ రోజును జాతీయ సెలవు దినంగా ప్రకటించారు. కాల క్రమేణా ప్రపంచమంతటా వ్యాప్తి చెంది సుమారు 40కి పైగా దేశాల్లో ఏటా మే 2వ ఆదివారాన్ని మదర్స్‌డేగా జరుపుకుంటున్నారు.

కరీంనగర్ కల్చరల్, మే 10 (ఆంధ్రజ్యోతి):

అనురాగం.. ఆత్మీయతకు రూపం అమ్మ.. అమృతానికి అర్పణకు ఆలంబన.. త్యాగానికి నిర్వచనం.. 'మనిషి పుట్టుకకు పట్టుగొమ్మ అమ్మ'

అని అంటాడు ఓ కవి...

'అమ్మ ఒక వైపు, దేవతలంతా మరో వైపు సరితూచమంటే ఒరిగేను అమ్మ వైపు'

అని అంటాడు మరో కవి...



నవమాసాలు మోయడంతో మొదలు బుడిబుడి అడుగుల నడకను, భవితను నిర్దేశించే నడతను నేర్పుతుంది. ఎంత ఎదిగినా ఎప్పుడు తమ పిల్లల క్షేమం కోసం పరితపిస్తుంది. అందుకే అమ్మను మించి మరో దైవమున్నదా? అంటారు. శాస్త్రాలు కూడా మాతృదేవోభవ అని చెప్పాయి. ప్రతీ వ్యక్తి జీవితంలో తల్లి శిక్షణ, తండ్రి ఆదర్శం. గురువు ప్రేరణ తప్పనిసరని పురాణాలు బోధిస్తున్నాయి. జన్మనిచ్చింది మొదలు పెద్ద య్యే వరకు లాలించి, బుజ్జగించి, కోప్పడి, కొట్టి తిట్టి, ప్రేమించి అనేక రకాలుగా బిడ్డ ఎదుగుదల కోసం ఓపిక ఉన్నంతకాలం పరితపిస్తుంది. ఆ మాతృమూర్తికి ఎంత ఎంత చేసినా తక్కువే. అమ్మ ప్రేమను అర్థం చేసుకొని హృదయాలను కరిగించి పునీతం చేసేందుకే మదర్స్ డే పుట్టిందేమో. అమ్మను ఆది నుంచి అవసాన కాలం వరకు కంటికి రెప్పలా చూసుకుంటూ ఆమె రుణం తీర్చుకునేందుకు ప్రతిన బూనకతప్పదు. ఆదివారం మాతృదినోత్సవం సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేకం.

● మాతృమూర్తి యాదిలో...

తల్లికి గౌరవం దక్కాలని భావించే కొందరు కొన్ని వివిధ కార్యాల ద్వారా భక్తిని చాటుకుంటున్నారు. మరణించిన తల్లులకు కొన్ని చోట్ల ఆలయం నిర్మిస్తున్నారు. కవులు, రచయితలు జీవించి ఉన్న, మరణించిన తమ తల్లులకు తాము రచించిన పుస్తకాలను అంకిత మిస్తున్నారు. తల్లుల పేరిట పురస్కారాలు అందజేస్తున్నారు. ప్రత్యేక స్మృతి సంచికలు విడుదల చేస్తున్నారు. మరి కొందరు ఏటా వస్తు, ధన, వస్త్ర రూపేణ బహుమతులు అందించి ఆశీస్సులందుకుంటున్నారు. తీర్థ యాత్రలకు, పుణ్య క్షేత్రాలకు తీసుకెల్తూ ఆధ్యాత్మిక, మానసిక ప్రశాంతతను కలిగిస్తున్నారు.

కష్టాల కొలిమిలో కొండంత అండ.. మా అమ్మ

● కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



తన తల్లి నూర్జహాన్‌తో కరీంనగర్ సీపీ గౌస్‌ఆలం

కరీంనగర్ క్రైం, మే 10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్‌ఆలం 2017 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన ఉన్నత స్థానంలో ఉండడానికి కారణం ఆయన తల్లి నూర్జహాన్. ఐదుగురు కొడుకుల్లో గౌస్ ఆలం చిన్నవారు. ఆయన సోదరుల్లో ఇద్దరు మర్చంట్ నేవీలో, ఒకరు శాస్త్రవేత్తగా, మరొకరు రేడియాలజిస్ట్‌గా స్థిరపడ్డారు. వారి తండ్రి సయ్యద్ ఆలం భారత సైన్యంలో సుబేదార్‌గా పనిచేశారు. 1993లో రోడ్డు ప్రమాదంలో మరణించారు. తండ్రి మరణించినప్పుడు గౌస్ ఆలం సంవత్సరం వయస్సున్న పసివాడు. ఐదుగురు పిల్లల బాధ్యతను తనపై వేసుకుని నూర్జహాన్ ధైర్యంగా ముందుకు సాగారు. భర్త మరణించిన మూడు సంవత్సరాల తర్వాత డిల్లీ ఆర్డినెన్స్ డిఫెన్స్‌లో క్లర్క్‌గా ఉద్యోగంలో చేరారు. సమస్యలను ఎదుర్కొంటూ పిల్లలకు మంచి చదువు చెప్పించారు. ఆ



కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో సీపీ గౌస్‌ఆలం, కుటుంబ సభ్యులు

కష్టానికి ఫలితమే ఈరోజు తాము ఈ స్థాయిలో ఉన్నామని సీపీ గౌస్‌ఆలం గర్వంగా చెబుతారు. తల్లి జీతం, తండ్రి పెన్షన్, ప్రభుత్వం నుంచి వచ్చిన స్కాలర్‌షిప్‌ల ద్వారానే తాము చదువుకోగలిగామని ఆయన తెలిపారు. తండ్రి మరణం తర్వాత కుటుంబ బాధ్యతలన్నీ తన తల్లి ఒక్కరే మోశారని ఆయన గుర్తు చేసుకున్నారు. మాతృ దినోత్సవం సందర్భంగా, గౌస్‌ఆలం తన తల్లి చూపిన ధైర్యానికి, చేసిన త్యాగానికి శిరస్సు వంచి నమస్కరిస్తూ, ఆమెకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

సరస్వతీ పుష్కరాల్లో ఉమ్మడి జిల్లా ఉద్యోగులకు విధులు

కరీంనగర్ కల్చరల్, మే10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవ్‌పూర్ మండలంలో ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకు గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహిగా ప్రవహించే సరస్వతీ నదికి పుష్కరాలు రానున్నాయి. ఈ పుష్కరాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన దేవాదాయశాఖ అధికారులు, ఉద్యోగులకు డిప్యుటేషన్‌పై విధుల నిర్వహణకు రాష్ట్ర దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఆదేశాల మేరకు ఆర్‌జేసీ ఉత్తర్వులు జారీ చేశారు. పర్యవేక్షకుల్లో ఒకరుగా ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ నాయిని సుప్రియతోపాటు పలువురు ఈవోలు, సిబ్బంది, వేదపండితులు, అర్చకులు, శాఖ పరిధిలోకి వచ్చే డోలు, సన్నాయి బృందం వారు అక్కడ విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఈవోలు వుడుతల వెంకన్న, పి.వామన్, డీవీ మారుతి రావు, కె.కాంతారెడ్డి, జి. సుదర్శన్‌రెడ్డి ఉన్నారు. సిబ్బంది విభాగంలో బి.లక్ష్మీరాజం, కె. రాజేందర్, ఆర్.గంగాధర్, ఎ.మనోహర్, ఎ.సుధాకర్, ఎస్.రాజయ్య ఉన్నారు. వీరంతా ఘాట్‌ల వద్ద, ఆలయంలో క్యూలైన్ల వద్ద విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రత్యేక పూజలకు రాజన్న సిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన వేదపండితులు జయరామశర్మ, మధు హరీశ్‌కు విధులు కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో శాఖ పరిధిలోకి వచ్చే డోలు సన్నాయి బృందం వారెవరూ లేరు. శనివారం రాష్ట్ర కమిషనర్ అన్ని జిల్లాల ఏసీలు, అధికారులతో జూమ్ ద్వారా సమావేశం నిర్వహించారు. విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహించవద్దని, భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఉత్తర్వుల కాపీలను పంపించారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్


● 53 మంది వాహనదారులకు జరిమానా



వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ కరీం ఉల్లాఖాన్

కరీంనగర్ క్రైం, మే 10 (ఆంధ్రజ్యోతి): పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కరీంనగర్ ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి పర్యవేక్షణలో శనివారం ప్రత్యేక తని ఖీలు నిర్వహించారు. కరీంనగర్ వన్‌టౌన్ ఎదుట నిర్వహించిన తనిఖీల్లో నంబరు ప్లేట్ల ఉల్లంఘనలు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేని మొత్తం 53 వాహనాలను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టారు. వాహన యజమానులకు జరిమానా విధించడంతోపాటు, సరైన నంబరు ప్లేట్లు అమర్చుకున్న అనంతరమే యజమానులకు అప్పగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ కరీముల్లాఖాన్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యతని, హై సెక్యూరిటీ నంబరు ప్లేట్ల వినియోగం అత్యంత అవసరమని అన్నారు. ట్రాఫిక్ చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు. స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ సీఐ పర్శ రమేష్, ఎస్సైలు ఇసాక్ అహ్మద్, ఉపేంద్రాచారి, గణేష్ పాల్గొన్నారు.

'ఆకెళ్ల'కు గంద్ర హనుమంతరావు పురస్కారం



ఆకెళ్ల నాటికలు పుస్తకం



ఆకెళ్ల వేంకట సూర్యనారాయణ

కరీంనగర్ కల్చరల్, మే (ఆంధ్రజ్యోతి) 10: కవిత్వేతర ప్రక్రియలకు ఏటా అందించే గంద్ర హనుమంతరావు స్మారక పురస్కారం 2024కు ప్రముఖ సినీ, నాటక రచయిత ఆకెళ్ల వెంకట సూర్యనారాయణ (ఆకెళ్ల నాటికలు పుస్తకం) ఎంపికైనట్లు పురస్కార కమిటీ కన్వీనర్ డాక్టర్ గంద్ర లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15న హైదరాబాద్‌లో పురస్కార ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పురస్కార కమిటీ సభ్యులు మాడిశెట్టి గోపాల్, కెఎస్ అనంతాచార్య, గాజుల రవీందర్, స్తంభంకాడి గంగాధర్ పారదర్శక సూచనల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

● ఆకెళ్ల ప్రస్థానం

కాకినాడకు చెందిన ఆకెళ్ల వెంకట సూర్యనారాయణ వివిధ వార, మాస పత్రికల్లో 200కి పైగా కథలు రాశారు. 30కి పైగా నవలల రచయితగా పురస్కారాలు అందుకున్నారు. టీవీ సీరియళ్లకు రచయితగా, స్క్రీన్ ప్లే, కథ, మాటల రచయితగా బాధ్యతలు నిర్వహించారు. సినిమాలకు రచనలందించడంతోపాటు కొన్నింటికి దర్శకత్వం వహించారు. సుమారు 40 పద్య నాటికలు రాశారు. 13 సార్లు నంది పురస్కారాలను గెలుచుకున్నారు.

గీత కార్మికుడికి తీవ్రగాయాలు



గాయపడ్డ గీత కార్మికుడు

ధర్మారం, మే 10 (ఆంధ్రజ్యోతి) ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడిన గీత కార్మికుడికి తీవ్రగాయాలు అయ్యాయి. మండలంలోని దొంగతుర్తి గ్రామానికి చెందిన పంతంగి శ్రీనివాస్ వృత్తిలో భాగంగా శనివారం కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడగా తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబీకులు తెలిపారు.



ఎనిమిది పదుల వయసులో పశువుల కాపరిగా..

- అరవై ఏళ్లుగా ఇదే పని..
- ఉదయం నుంచి సాయంత్రం వరకు బగుళ్లగుట్ట వద్దనే
- పలుమార్లు అగుపించిన పెద్దపులి



ఆరుకుల రాజయ్య

ముత్తారం, మే 10 (ఆంధ్రజ్యోతి): ఈ చిత్రంలో ఉన్న ఇతని పేరు ఆరుకుల రాజయ్య. వయసు 80 సంవత్సరాలు. ఈ వయసులోనూ రోజూ 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న బగుళ్లగుట్టకు పశువులను మేతకు తీసుకెళ్తూ ఉపాధి పొందుతున్నాడు. సుమారు 64 ఏళ్లుగా ఇదే పని. ఆవులను రోజు ఉదయం మేతకు తీసుకెళ్లి సాయంత్రం ఇంటికి చేర్చడమే మచ్చుపేట గ్రామానికి చెందిన ఆరుకుల రాజయ్యకు తెలిసిన పని.

● పెద్దపులిని చూసిన రాజయ్య

మచ్చుపేట శివారులోని బగుళ్ల గుట్టకు పెద్దపులి తరుచూ వస్తోంది. నాలుగేళ్ల క్రితం పెద్దపులి కేవలం నాలుగు అడుగుల దూరంలో రాజయ్యకు ఎదురుపడింది. అయితే అతను కర్రను పట్టుకొని అలాగే నిలబడ్డానని తెలిపాడు. దీంతో పెద్దపులి వెనుదిరిగి వెళ్లిందని తెలిపాడు. ఇప్పటికీ సుమారు పదిసార్లు దూరం నుంచి పెద్దపులిని చూసానని తెలిపాడు. ఒకసారి మాత్రం ఆవుల మందపై పెద్దపులి దాడి చేసి ఒక ఆవును ఎత్తుకెళ్లిందని పేర్కొన్నాడు.

● రోజూ ఉదయమే గుట్టకు దారి

రాజయ్య ఉదయమే సుమారు 150 ఆవులతో బగుళ్లగుట్టకు బయలుదేరుతాడు. తలకు రుమాలు, చేతిలో కర్ర, నడుముకు సద్ది, భుజాన సంచితో బయలుదేరుతాడు. ఆవులను మేపుకొని సాయంత్రం ఇంటికి చేరుతాడు. ఇద్దరు పిల్లలు స్థిరపడగా ఆవులతోనే జీవితాన్ని గడిపేస్తున్నాడు. ఆవులు అస్వస్థతకు గురైతే ప్రకృతి వైద్యం అందించి ఆవులను కాపాడుతున్నాడు.

కొండగట్టులో భక్తుల సందడి



కొండగట్టులో భక్తులు

మల్యాల, మే 10(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం శనివారం భక్తులతో సందడిగా మారింది. వేలాదిగా వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో అభిషేక పూజలు, సత్యనారాయణ వ్రతాలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

రాజన్న కోడెలకు పశుగ్రాసం



ట్రాక్టర్‌ల ద్వారా తరలిస్తున్న పశుగ్రాసం

సుల్తానాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయ కోడెలకు సుల్తానాబాద్ మండలం కనుకుల, రామునిపల్లి, మారుతినగర్ గ్రామాలకు చెందిన రైతులు 40 ట్రాక్టర్ల ద్వారా శనివారం పశుగ్రాసాన్ని తీసుకువెళ్లారు. మూడు గ్రామాలకు చెందిన రైతులు శనివారం సింగిల్ విండో వైస్‌చైర్మన్ కొమ్మిడి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో జానకి రామ ట్రాక్టర్ అసోసియేషన్ వారు 40 ట్రాక్టర్లలో పశుగ్రాసాన్ని వేములవాడకు తీసుకువెళ్లారు.


పల్లిమక్త-సుద్దాలకు చేరుకున్న మల్కపేట రిజర్వాయర్ నీరు



పల్లిమక్తలో పూజలు చేస్తున్న రైతులు

కోనరావుపేట, మే 10 (ఆంధ్రజ్యోతి): మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ నీరు పల్లిమక్త, సుద్దాల గ్రామాలకు చేరుకున్నాయి. దీంతో ఆయా గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కొబ్బరికాయ కొట్టి పూలు చల్లి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోనరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండలంలో నీటి ఎద్దడి ఉండదని చొరవ తీసుకొని మల్కపేట రిజర్వాయర్ నీటిని కుడికాలువ ద్వారా విడుదల చేశారని అన్నారు. కుడికాలువ ద్వారా మల్కపేట, ధర్మారం, నాగారం, కొలనూరు, రామన్నపేట, సుద్దాల, వేములవాడ మండలం మారుపాక గ్రామాలకు సాగు, తాగునీరు అందుతుందని అన్నారు. మల్కకపేట రిజర్వాయర్ నీటిని విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఆయా గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పాల నాగభూషణం, గ్రామశాఖ అధ్యక్షుడు సిద్రవేణి ప్రభాకర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

నేడు నాంపల్లి లక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవం



వేములవాడ కల్చరల్, మే 10 (ఆంధ్రజ్యోతి): వేములవాడ సమీపంలోని నాంపల్లి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరగనుంది.

స్వామివారి బ్రహ్మోత్సవాలను ఈ నెల 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు రాచకొండ రామాచారి, రాచకొండ విజయేంద్ర చారి, సుదర్శనచారి ఆధ్వర్యంలో 11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కొండపైన ఉన్న ఉత్సవమూర్తులను ఊరేగింపుగా కింద ఏర్పాటు చేసిన కల్యాణవేదిక పైకి బాజాభజంత్రీల మధ్య భక్తుల కోలాట నృత్యాలతో తీసుకువస్తారు. స్వామివారి కల్యాణాన్ని ఉదయం 10.30 గంటలకు వైభవోపేతంగా నిర్వహించనున్నారు. కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలిరానున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో గుట్ట ఏఈవోలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, సూపరింటెండెంట్ నరేందర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహించనున్నారు.

వైశాఖ శుద్ధ చతుర్దశి రోజున కళ్యాణం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ఆదివారం ఉదయం 6.30 గంటలకు అభిషేకం, హోమం, బలిహరణం, 10.30 గంటలకు శ్రీభూనీలా సమేత లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు.

తర్వాత నివేదన, తీర్థప్రసాదాలు, సాయంత్రం పూర్ణాహుతి, బలిహరణం, మంగళాశాసనం నిర్వహించనున్నారు. 12వ తేదీ సోమవారం చతుఃస్థా నార్చన, హోమ కార్యక్రమాలు, మహాపూర్ణాహుతి, బలిహరణం, భూతబలి, దేవాతో ద్వాసం, ధ్వజ అవరోహణం, వేదవిన్నపాలు, తీర్థప్రసాదాలు, మహదాశీర్వచనంతో శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

ధర్మపురిలో వైభవంగా తులసీ అర్చన



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ధర్మపురి, మే 10 (ఆంధ్రజ్యోతి): నరసింహ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో స్వామివారలకు తులసీ అర్చన కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ నెల మూడో తేదీ నుంచి ప్రారంభమైన నరసింహ నవరాత్రోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఉదయం ఆలయ వేదపండితులు స్వామి వారలకు రుద్రాభిషేకం, విశేష పూజలు, సప్త హారతులు, తులసీ అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహా నివేదన, సప్త హారతులు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారలను దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, వేదపారా యణదారు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సంగనభట్ల దినేష్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

● న్యూస్ బాక్స్

తీగలగుట్టపల్లిలో పోలీసుల పెట్రోలింగ్

కరీంనగర్ క్రైం, మే 10(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లిలోని పలు ప్రాంతాల్లో రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై లక్ష్మారెడ్డి, సిబ్బంది ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు చేస్తున్నామని సీఐ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులు, భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

క్రైస్తవ ఉజ్జీవ మహాసభలు

కరీంనగర్ కల్చరల్, మే 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని సేయింట్ మార్క్ చర్చి గ్రౌండ్‌లో స్థానిక సీఎస్ఐ సంఘాల ఆధ్వర్యంలో శనివారం క్రైస్తవ ఉజ్జీవ మహాసభలు కొనసాగాయి. వైజాగ్‌కు చెందిన జాతీయ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన ప్రవచకుడు డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సి.రాములు, ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

బాలురను నాణ్యమైన విద్యకు దూరం చేస్తున్న ప్రభుత్వం

సుభాష్‌నగర్, మే 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బాలురను నాణ్యమైన విద్యకు దూరం చేస్తోందని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంకటి శేఖర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. 2007లో ఉత్తర తెలంగాణ విద్యార్థుల కోసం నీట్ గురించి నాటి గురుకుల కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో అల్గునూరులో సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ప్రారంభించారని తెలిపారు. అందులో నుంచి బాలురను వేరు చేయడం ఈ ప్రాంత విద్యార్థులకు అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు.

దేశభక్తిలో కాంగ్రెస్‌కు సాటిరారు

కరీంనగర్ అర్బన్, మే 10 (ఆంధ్రజ్యోతి): దేశభక్తి, దేశరక్షణలో కాంగ్రెస్ పార్టీకి ఎవరూ సాటిరారని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యుద్ధం నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలు వాయిదా వేయాలని ఎమ్మెల్సీ కవిత కోరుతున్నారని, పోటీల నిర్వహణ రాష్ట్ర పరిధి కాదని తెలిపారు. దేశంకోసం పోరాటాలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అని పేర్కొన్నారు.

దేశ ప్రజలందరూ ఐక్యంగా ఉండాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, జాతీయతను చాటాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. శనివారం నగరంలోని మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారత సైనికులకు మద్దతుగా కరీంనగర్ గోవిందపతి సేవా సంస్థ, శ్రీసేవామార్గ్ సంస్థ, నగర కమిటీ మహిళా ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో వినూత్నంగా సిందూరంతో కూడిన చేతిముద్రలను తెల్లటి వస్త్రంపై ఉంచి భారత ప్రభుత్వానికి పంపించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దతు తెలిపారు. అనంతరం నగరంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనతో తన ఒక నెల వేతనాన్ని ఇండియన్ ఆర్మీకి పంపించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన చెక్కును త్వరలోనే కలెక్టర్‌కు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసేవామార్గ్ సంస్థ అధ్యక్షురాలు మునిపల్లి ఫణీత, గోవిందపతి ఎవారి సేవా సంస్థ ఫౌండర్ చైర్మన్ పాలవేడు శ్రీనివాస్, పడకంటి ఇందు, నకిరేకొమ్ముల పద్మ, సరళ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

జర్నలిస్టుల సంఘీభావ ర్యాలీ

గణేశ్‌నగర్: భారత సైనికులకు మద్దతుగా కరీంనగర్‌లో జర్నలిస్టులు సంఘీభావ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌ను ప్రపంచపటంలో లేకుండా చేయాలన్నారు. కోశాధికారి గాజుల వెంకట్, స్టేట్ హెల్త్ కమిటీ సభ్యులు విజయసింహారావు, మహేంద్ర చారి, యాంటీ ఎటాక్ కమిటీ మెంబర్ ఈద మధుకర్, జిల్లా ఉపాధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ సంపత్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కోశాధికారి సతీష్, జాయింట్ సెక్రెటరీ సంపత్, శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పౌరహక్కుల సంఘం మహాసభల కరపత్రం ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఫిలింభవన్‌లో ఈ నెల 14న నిర్వహించనున్న పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా ఐదో మహాసభల కరపత్రాన్ని శనివారం కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల శాంతి చర్చల కమిటీ అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్, పౌరహక్కుల సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం నాయకులు మాట్లాడుతూ 'కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి' అనే అంశంపై చర్చించనున్నట్లు తెలిపారు. పౌరహక్కుల సంఘం సహాయ కార్యదర్శి కుమారస్వామి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ పాల్గొన్నారు.

ముగిసిన ఒలింపియాడ్ ఫౌండేషన్ తరగతులు

భగత్‌నగర్, మే 10(ఆంధ్రజ్యోతి): అల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన ఒలింపియాడ్ ఫౌండేషన్ తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో అగ్రగామిగా ఉండాలని, అవకాశాలను సద్వినియోగం చేసకోవాలని అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యార్థుల సౌకర్యార్థం ప్రైవేట్ విద్యాసంస్థల్లో అందిస్తున్న విద్యను అందించడమే లక్ష్యంగా అత్యుత్తమ శిక్షణ ఇప్పించామన్నారు. శిక్షణ అనంతరం వారికి పరీక్ష నిర్వహించి బహుమతులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండల విద్యాధికారి వేణు, ఒలింపియాడ్ సమన్వయ కర్త అశోక్‌రెడ్డి, రాష్ట్ర గణిత ఫోరం అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో నరేందర్‌రెడ్డి, డీఈవో జనార్దన్‌రావు

ఆర్మీ సంఘీభావ ర్యాలీకి తరలిరావాలి

కరీంనగర్ క్రైం, మే 10 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఆర్మీకి సంఘీభావంగా తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్‌లో నిర్వహించనున్న ర్యాలీకి ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు భారీగా తరలిరావాలని ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు కలెక్టరేట్ నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను ఎంప్లాయీస్ జేఏసీ నాయకులు శనివారం ఆయన చాంబర్‌లో కలిసి ఆహ్వానించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక పర్యాటకులను పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు కాల్చిచంపడంతో యావత్ భారతదేశ ప్రజలు కన్నీటిపర్యంతమయ్యారన్నారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి ఉగ్రవాదులను మట్టికరిపించారని, ఇండియన్ ఆర్మీ సత్తా చూపించారని అన్నారు. దీనికి తామందరం భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ జేఏసీ కన్వీనర్ మడిపెల్లి కాళీచరన్‌గౌడ్, కోశాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ హర్మేందర్‌సింగ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీపీని ఆహ్వానిస్తున్న ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నిండు ప్రాణానికి రక్షణ 'హెల్మెట్'

(5వ పేజీ తరువాయి)

ంచకుంటే పోలీసులు, రవాణాశాఖ అధికారులు జరిమానా విధించే అవకాశమున్నది. వేగంకన్నా క్షేమంగా ప్రయాణమే ముఖ్యమనేది ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తుంచుకోవాలి.

● నిబంధనలకు విరుద్ధంగా..

మైనర్ బాలురు, యువకులు డ్రైవింగ్ మీద అవగాహన లేకుండానే హెల్మెట్ ధరించకుండా మితిమీరిన వేగంతో వాహనాలను నడపడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. యువత ద్విచక్రవాహనాలు నడిపే సమయంలో హెల్మెట్‌ను గుదిబండగా చూస్తున్నారు. హెల్మెట్ లేకుండా బైక్‌పై రయ్..రయ్..మంటూ దూసుకుపోవటం ఫాషన్‌గా మరింది. ఇదే ప్రాణాలమీదికి కొనితెచ్చుకుంటున్నారు. కరీంనగర్‌లో 10 నుంచి 20 సంవత్సరాల్లోపు యువకులు ఎక్కువగా రాష్ డ్రైవింగ్ చేస్తున్నారు. ఇటీవల పోలీసుల తనిఖీల్లో దాదాపు 100 మంది మైనర్లు రాష్ డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు చిక్కగా వారి కుటుంబ సభ్యులను ఠాణాలకు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. మైనర్లు, లైసెన్స్‌లేని వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదుచేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

● అవగాహన కల్పిస్తే..

ప్రతి ద్విచక్రవాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకువచ్చింది. హైకోర్టు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. అయినా ఆ ఆదేశాలు అమలుకు నోచుకోవడం లేదు. పోలీసు కమిషనరేట్‌లో కొంతకాలం వరకు హెల్మెట్‌ధారణ తప్పనిసరి చేస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించారు. ఇటీవలి కాలంలో ఈ హెల్మెట్ నిబంధనపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి చేస్తూ పోలీసులు, రవాణాశాఖ అధికారులు అవగాహన కల్పిస్తే స్వచ్ఛందంగా హెల్మెట్ దరించడం అలవాటవుతుంది. పోలీసుల తనిఖీల కోసం కాకుండా ద్విచక్రవాహనదారులు నాణ్యత కలిగిన హెల్మెట్లను కొనుగోలు చేసి ధరిస్తేనే ఫలితంగా ఉంటుంది. ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్లను ధరిస్తే ప్రమాదాల సమయంలో రక్షణ ఉంటుందని పోలీసులు, నిపుణులు చెబుతున్నారు.

20న ఆటోల బంద్

భగత్‌నగర్, మే 10(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈ నెల 20న ఆటోల బంద్ పాటించనున్నట్లు జిల్లా పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని శ్రీనివాస్ తెలిపారు. శనివారం గణేష్‌నగర్, ఎన్టీఆర్ చౌక్ బైపాస్, చింతకుంట రెడీమిక్స్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకు ఈ నెల 20న దేశ వ్యాప్తంగా ఉన్న ఆటో, కారు, లారీ, బస్సు, రెడీమిక్స్ డ్రైవర్లు, మెకానిక్‌లు కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డా అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, కనకయ్య, దేవయ్య, ప్రశాంత్, అసాహుద్దీన్, ఆయూబ్, హరీష్‌కుమార్, సదయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నగునూర్ ట్రాక్టర్ అసోసియేషన్ కార్యర్గం

కరీంనగర్ రూరల్, మే 10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం నగునూర్ గ్రామ ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాఘం తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాపధ్యక్షుడిగా వరి శ్రీనివాస్, కార్యదర్శిగా బోనగిరి హన్మంతరావు, క్యాషియర్‌గా దామరెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శిగా నర్సయ్య, సభ్యులుగా భూత్కూరి రమేష్, తొంటి గంగయ్య, దామరపెల్లి శ్రీనివాస్, సాయిల్ల రవీందర్, సురేష్, కస్తూరి రాజురెడ్డి, బండారి శ్రీనివాస్, తాపి కొండ రాజు, ఎముండ్ల తిరుపతి, కొత్తకొండ వినోద్ ఎన్నికయ్యారు.



తిరుపతిని సన్మానిస్తున్న సభ్యులు

'ఆపరేషన్ సిందూర్'కు మద్దతుగా ప్రత్యేక పూజలు

హుజూరాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో కమిటీ సభ్యులు దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఆదేశాల మేరకు ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనదేశ సైనికులకు హనుమాన్‌స్వామి పరి పూర్ణమైన అనుగ్రహం కలిగి, మరింత శక్తియుక్తులను ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలిపాక శంకర్, అర్చకుడు భాస్కర్‌శర్మ, హనుమాన్ దీక్షాపరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

తిమ్మాపూర్, మే 10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్‌తోపాటు తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండీ కాలనీలో తిమ్మాపూర్ సీఐ సదన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ భారత్ పాకిస్థాన్ సరిహద్దులో జరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా ప్రజల్లో అభద్రతా భావం తొలగించడానికి పోలీసుల కవాతు నిర్వహించినట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తుల కదలికలపై ఆరాతీసి వాహనాలను తనిఖీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎండీ, చిగురుమామిడి, గన్నేరువరం ఎస్సైలు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

శనిత్రయోదశి పూజలు

కరీంనగర్ కల్చరల్, మే 10 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ఆలయాల్లో శనివారం శనిత్రయోదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవగ్రహాలు ఉన్న శైవ, వైష్ణవ ఆలయాలతోపాటు ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. అధిక సంఖ్యలో భక్తులు శనైశ్చరునికి దీపారాధన, తిల, తైలాభిషేకాలు తదితర పూజలు చేశారు. పలువురు భక్తులు నల్ల నువ్వులు, నల్ల దుస్తులను దక్షిణ దానంగా సమర్పించారు. దాన ధర్మాలు ఆచరించారు.

ఆరేళ్లుగా పగలు, రాత్రి వెలుగుతున్న వీధి దీపాలు

మానకొండూర్, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నారం గ్రామంలోని వాటర్ ప్లాంట్ ఏరియాలో ఆరేళ్లుగా పగలు, రాత్రి తేడా లేకుండా వీధిదీపాలు వెలుగుతూనే ఉన్నాయి. దీనిపై పాలకులు, అధికారులు పట్టించుకున్న దాఖలాలే లేవు. మరికొన్ని వాడల్లో సాయంత్రం అయిందంటే వీధిదీపాలను వేసేనాథుడే లేకపోవడంతో ప్రతిరోజు విద్యుత్ స్తంభం వద్దకు వెళ్లి వీధిదీపాల స్విచ్‌ను వేస్తుంటామని కాలనీవాసులు తెలిపారు. స్విచ్‌వేసే క్రమంలో ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవ్వరని కాలనీవాసులు వాపోతున్నారు. ఆరేళ్లుగా పగలు, రాత్రి వెలుగుతన్న వీధిదీపాలపై అధికారులు దృష్టిసారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



వెలుగుతున్న వీధిదీపం

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Kusuma Sammaiah (new name) S/o. kusuma Ramaswamy, R/o. 12-246, Kakatiya colony, Huzurabad have changed my name from Kusma Sammaiah (old name) to Kusuma Sammaiah (new name) for all purposes

AJK-238038

CHANGE OF NAME

★ I, Kusuma Aruna (new name) W/o. Kusuma Sammaiah, R/o. 12-246, Kakatiya Colony, Huzurabad have changed my name from Kusma Aruna (old name) to Kusuma Aruna (new name) for all purposes

AJK-238038

COMMERCIAL BUILDING FOR LEASE OR RENT

★ KNR, Near Court Chowrasta Main Road, Ground Floor, First Floor-17000 Sft, 2nd Floor- 2000 Sft Two Side Road Facing good for Hospital, Shopping, Education Instituion. Contact : 9441776444

AJK-238156

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 9703618691, 99854 10640

జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్ : 99854 11262

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

శంకరపట్నం పీహెచ్‌సీ తనిఖీ

శంకరపట్నం, మే 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. వ్యాక్సిన్ స్టోర్ చేసే గదిని సందర్శించి, వ్యాక్సినేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, లేబర్ రూమ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ అనిల్, స్టాఫ్‌నర్సు స్వప్న, రజిత, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా

అన్నిమతాల ప్రజలు సోదరభావంతో మెలగాలి

చొప్పదండి/ రామడుగు, మే 10 (ఆంధ్రజ్యోతి): భారత్,పాకిస్తాన్‌దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో మండలంలోని అన్నిమతాల ప్రజలు సోదరభావంతో మెలగాలని చొప్పదండి సీఐ ప్రకాశ్ గౌడ్, రామడుగు ఎస్సై రాజు అన్నారు. శనివారం ఆయా పోలీస్‌స్టేషన్‌లో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. సోషల్‌మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, ఒకరిపై ఒకరు రెచ్చ గొట్టే ప్రసంగాలు, సోషల్‌మీడియా పోస్టులు చేసుకోవద్దన్నారు.



రామడుగులో మాట్లాడుతున్న ఎస్ఐ

కిట్స్‌లో అడ్వాన్స్ లీడర్‌షిప్ క్యాంప్

హుజూరాబాద్‌రూరల్, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ ఎన్‌సీసీ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్లకు జాతీయస్థాయి అడ్వాన్స్ లీడర్‌షిప్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ లెఫ్టినెంట్ కల్నల్ ఏకే జయంత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 నుంచి 25వరకు క్యాంపు జరుగనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో ఎన్‌సీసీ క్యాడెట్లకు భారత సాయుధదళాలలో ప్రవేశానికి కావాల్సిన శిక్షణ ఇస్తారన్నారు. ఈశిక్షణ శిబిరంలో మహారాష్ట్ర, ఒరిస్సా, ఛత్తీస్‌గడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి క్యాడెట్స్ శిక్షణ తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ నుంచి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల నుంచి వచ్చే విద్యార్థులకు అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ మే16నుంచి 25వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్యాంపునకు దాదాపు 350మంది క్యాడెట్లు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్ లీడర్‌షిప్ క్వాలిటీస్, ఫైరింగ్, మ్యాప్‌రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్టూబాటిల్ క్రాఫ్ట్ తదితర వాటిల్లో శిక్షణ ఇస్తారని తెలిపారు.

సైనికులకు సంఘీభావంగా ర్యాలీ

హుజూరాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో హాకీక్లబ్ ఆధ్వర్యంలో శనివారం సైనికులకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాలు పట్టుకుని భారత్ మాతాకీ జై.. జై జవాన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో తోట రాజేంద్రప్రసాద్, తిరుపతి, శ్రీనివాస్, సమ్మయ్య, రవికుమార్, శంకర్, యూసుఫ్, సంజు, సాయికృష్ణ, రాజేష్, విక్రమ్, వినయ్, రాజ్‌కుమార్, వంశీ, క్రీడాకారులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న హాకీ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు

పోలీస్ క్వార్టర్స్‌లో పందుల స్వైరవిహారం

జమ్మికుంట, మే 10 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కోరపల్లి రోడ్డులో గల పోలీస్‌క్వార్టర్స్ పరిసర ప్రాంతాల్లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. గతంలో మున్సిపల్ పరిధిలో పందులు విచ్చల విడిగా సంచరించేవి. మాజీమున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు బాధ్యతలు స్వీకరించిన కొద్దినెలలకే అప్పటి కమిషనర్ అనిసూర్ రషీద్ సహకారంతో పందులను పూర్తి స్థాయిలో నిర్మూలించారు. కానీ ఇటీవల పోలీస్ క్వార్టర్స్ పరిసరాల్లో పందులు మళ్లీ తిరుగుతుండటంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



జమ్మికుంట పోలీస్‌క్వార్టర్స్ పరిసరాల్లో సంచరిస్తున్న పందులు

ఆలయంలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలి

జమ్మికుంట రూరల్, మే 10 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని సామాజికకార్యకర్త సిలివేరు శ్రీకాంత్ అన్నారు. శనివారం జమ్మికుంటలో ఆయన మాట్లాడుతూ 2006నుంచి 2025వరకు దేవాలయం అభివృద్ధి కోసం అయ్యప్పస్వాములు, భక్తులు కానుకలుగా ఇచ్చిన కోట్లాది రూపాయలను స్వార్థప్రయోజనాల కోసం ఉపయోగించారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం స్పందించి దేవాలయానికి సంబంధించిన నగదు, భూములను తమ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైకుంఠ రథాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలి

జమ్మికుంట, మే 10 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గ్రామాలకు ఉపయోగపడే వైకుంఠరథం నిరుపయోగంగా మారిందని సీపీఎం మండల సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరేళ్లక్రితం రూ.7లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన వైకుంఠరథం అధికారుల నిర్లక్ష్యంతో తుప్పుపట్టి పోతోందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వైకుంఠరథాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

జన్మదిన వేడుకలు

హుజూరాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం కృష్ణారెడ్డికి నాయకులు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

కుటుంబానికి పరామర్శ

సైదాపూర్, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెన్కేపల్లి మాజీసర్పంచ్ కొత్త నారాయణరెడ్డి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు, మాజీఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన వెంట సీపీఐజిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, పీఏసీఎస్‌చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యుడు బోయిని అశోక్, తదితరులున్నారు.

వడదెబ్బ సోకకుండా అవగాహన

జమ్మికుంట రూరల్, మే 10 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం నాగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధికూలీలకు హెల్త్ ఎడ్యూకేటర్ ఎ మోహన్‌రెడ్డి వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం అవగాహన కల్పించారు. వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎమ్ తిరుమల, ఆశ కార్యకర్త సరిత, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆలయంలో అభిషేకం

జమ్మికుంట, మే 10 (ఆంధ్రజ్యోతి): భారత సైనికులకు మద్దతుగా వారి క్షేమం కోసం శ్రీవిశ్వేశ్వరస్వామి(బొమ్మలగుడి)లో సోమవారం ఉదయం 9గంటలకు విశేష అభిషేకం నిర్వహించనున్నట్లు అన్నపూర్ణ సేవాసమితి నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అమరవీరుడికి నివాళి

గంగాధర, మే 10 (ఆంధ్రజ్యోతి): పాకిస్తాన్‌తో యుద్ధంలో పోరాడి అమరుడైన వీరజవాను మురళినాయక్‌కు గంగాధర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మౌనం పాటించారు.